డీసీసీబీ డైరెక్టర్ అంజయ్యకు పలువురి పరామర్శ

- గుండెపోటుతో అంజయ్య కుమారుడి మృతి

డీసీసీబీ డైరెక్టర్ విరిగినేని అంజయ్యను పరామర్శిస్తున్న డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి

నిడమనూరు, ఆగస్టు 2 : మండల కేంద్రానికి చెందిన డీసీసీబీ డైరెక్టర్, నిడమనూరు పీఏసీఎస్ చైర్మన్ విరిగినేని అంజయ్య కుమారుడు శ్రీహర్ష గుండె పోటుతో మరణించగా.. వివిధ పార్టీల నాయకులు, అధికారులు అంజయ్యను పరామర్శించి ఓదార్చారు. హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న శ్రీహర్ష (37) శుక్రవారం తెల్లవారు జామున గుండెపోటుతో ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. కుటుంబసభ్యులు దవాఖానకు తరలించగా అప్పటికే మృతిచెందినట్లు డాక్టర్లు తెలిపారు. దాంతో మధ్యాహ్నం శ్రీహర్ష మృతదేహాన్ని నిడమనూరులోని ఆయన నివాసానికి తీసుకువచ్చారు. శనివారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. శ్రీహర్షకు కొద్దిరోజుల్లోనే మండలానికి చెందిన యువతితో వివాహ నిశ్చితార్థం జరుగాల్సి ఉండగా, ఆయన మరణం ఇరు కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపింది. మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కడారి అంజయ్య యాదవ్, సంగారెడ్డి సైబర్ క్రైమ్ డీఎస్పీ నూకల వేణుగోపాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు చేకూరి హనుమంతరావు, బొల్లం జయమ్మ, పోలె రామచంద్రం, మాజీ జడ్పీటీసీలు నందికొండ రామేశ్వరీమట్టారెడ్డి, అబ్బిడి కృష్ణారెడ్డి, వివిధ పార్టీల నాయకులు శ్రీహర్ష మృతదేహానికి నివాళులర్పించి అంజయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు.

డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను ఆమోదించాలి: సీపీఎం

మునుగోడు: సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి.

మునుగోడు /చందంపేట, జూలై 2 : దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలకు సాగునీరు అందించే డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను వెంటనే ఆమోదించి సాగు నీరు అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మునుగోడు, దేవరకొండ సీపీఎం కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గంలోని ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. డిండి ఎత్తిపోతల డీపీఆర్‌ను ఆమోదించి త్వరగా పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెల 9న నల్లగొండలో ప్రాజెక్టులపై నిర్వహిస్తున్న సదుస్సును మునుగోడు, దేవరకొండ ప్రాంతాలలోని రైతులు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశాల్లో నాయకులు ఐలయ్య, ఆనంద్, నల్లా వెంకటయ్య, బండా శ్రీశైలం, పాలడుగు నాగార్జున, జిల్లా కమిటీ సభ్యుడు చాపల మారయ్య వివిధ మండలాల కార్యదర్శులు పాల్గొన్నారు.

పచ్చదనం-స్వచ్ఛదనం విజయవంతం చేయాలి

- త్రిపురారం మండల ప్రత్యేకాధికారి శ్రీదేవి

త్రిపురారం : మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి శ్రీదేవి

త్రిపురారం, ఆగస్టు 2: మండలంలో ఉన్న 32 గ్రామ పంచాయతీల్లో స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని 5 నుంచి 9వ వరకు ఐదు రోజుల పాటు నిర్వహించాలని మండల ప్రత్యేకాధికారి శ్రీదేవి అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆమె మాట్లాడారు. ఐదు రోజులపాటు గ్రామాల్లో పచ్చదనం, స్వచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రం చేస్తూ విరివిగా మొక్కలను నాటాలన్నారు. ఎంపీడీఓ విజయకుమారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీఓ సుధీర్‌కుమార్, ఏఈలు వెంకట్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, ఏఓ పార్వతీచౌహాన్, ఏపీఓ శ్యామల, అధికారులు పాల్గొన్నారు.

దేవరకొండరూరల్ : మండల కార్యాలయంలో శుక్రవారం స్వచ్ఛదనం–పచ్చదనంపై ఇన్‌చార్జిఎంపీడీఓ నీలిమా అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నీలిమా మాట్లాడుతూ 5నుంచి వరకు 5 రోజులపాటు కార్యక్రమం ఉంటుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు విదివిధానాలను సూచించారు. కార్యక్రమంలో ఎంఎస్ఓ, ఎంపీఓ అధికారులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వలస కార్మికుడి మృతి

కట్టంగూర్, ఆగస్టు 2 : మండలంలోని అయిటిపాముల గ్రామంలో శుక్రవారం వలస కార్మికుడు అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .. పశ్చిమ బెంగాల్‌లోని సోనాముఖి జిల్లా, భంకురా మండలం, బొందలత గ్రామానికి చెందిన దిబాసిస్ బౌరి(19) బంధువులతో కలిసి అయిటిపాముల గ్రామ సమీపంలోని రాఘవేంద్ర ఫెర్రో అల్లాయిస్ కంపెనీలో కూలీ పనుల కోసం వచ్చాడు.కొంత కాలంగా దిబాసిస్ బౌరి అనారోగ్య సమస్యతో బాధపడుతున్నాడు. గురువారం తీవ్ర కడుపునొప్పి రావడంతో గమనించిన తోటి కూలీలు ముందుగా నకిరేకల్ ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లారు. పరిస్థితి విషమించడంతో నల్లగొండ ప్రభుత్వ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మృతుడి బాబాయి ఆకాశ్ బౌరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ ఎన్.శ్రీను తెలిపారు. కాగా దిబాసిస్ బౌరి కంపెనీలోనే పాముకాటుతో మృతి చెందినట్లు విశ్వసనీయ సమాచారం .

ఏఎమ్మార్పీ నీటిని విడుదల చేసి రైతాంగాన్ని అదుకోవాలి

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వల్లపురెడ్డి

పెద్దఅడిశర్లపల్లి, ఆగస్టు 2 : ప్రస్తుతం సాగర్‌లోకి నీరు చేరుతున్న నేపథ్యంలో ఏఎమ్మార్పీ ప్రాజెక్టు నీటి విడుదల చేసి రైతాంగాన్ని అదుకోవాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు యోల్గూరి వల్లపురెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. గత ప్రభుత్వం సాగర్ నీటి మట్టం 500 అడుగులు ఉన్నప్పటికీ ఏఎమ్మార్పీ ఆయకట్టు పరిధిలోని ప్రతి చెరువులకు తాగునీటి అవసరాల కోసం నీటిని విడుదల చేశారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నీటి విడుదలపై అవగాహన లేక ఈ యేడాది ఏఎమ్మార్పీని ఎండపెట్టిందని విమర్శించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325779-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | తొలుపులి : 9182777638

చలో సెక్రటేరియట్‌కు వెళ్లకుండా ఎక్కడికక్కడ అడ్డగింత

- చలో హైదరాబాద్ పిలుపు నేపథ్యంలో తాజా, మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్

కట్టంగూర్ పోలీస్‌స్టేషన్ ఎదుట నిరసన తెలుపుతున్న తాజా మాజీ సర్పంచులు

కట్టంగూర్, ఆగస్టు 2 : పెండింగ్ బిల్లులను ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తాజా మాజీ సర్పంచులు శుక్రవారం చలో హైదరాబాద్ సచివాలయ ముట్టడిని పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో పోలీసులు తెల్లవారుజామున పలు మండలాల్లో బీఆర్ఎస్ తాజా, మాజీ సర్పంచులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కట్టంగూర్‌లో సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుర్రం సైదులు, వడ్డె సైదిరెడ్డి మాట్లాడుతూ ఆరు నెలలుగా కేంద్రం ఇచ్చిన నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వ వాడుకొని పంచాయతీలను నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. అప్పు లు తెచ్చి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టామని అవి తీర్చక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితుల నెలకొన్నాయని పేర్కొన్నారు. అనంతరం స్టేషన్ ఎదుట నిరసన వ్యక్తం చేశా రు. అరెస్టు అయిన వారిలో పనస సైదులు, బోడ యాదగిరి, సిరిగిరెడ్డి శేఖర్‌రెడ్డి, పరశు రాములు, దాసరి సంజయ్‌కుమార్, వనం దుర్గయ్య ఉన్నారు.

- కేతేపల్లి : రాష్ట్ర సచివాలయం ముందు ధర్నాకు వెళుతుండగా పలువురు మాజీ సర్పంచులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు.ఈ సందర్భంగా సంఘం మండలాధ్యక్షుడు బడుగుల శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడం సమంజసం కాదన్నారు. అరెస్టు అయిన వారిలో గుడివాడ, ఇనుపాముల గ్రామాల మాజీ సర్పంచులు కట్ట శ్రవణ్‌కుమార్, జాల వెంకట్‌రెడ్డి, ఉన్నారు.
- చందంపేట : చలో హైదరాబాద్ నేపథ్యంలో బీఆర్ఎస్ తాజా మాజీ సర్పంచులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి చందంపేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సర్పంచుల ఫోరం మాజీ ఎస్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జర్పుల లోక్యనాయక్ మాట్లాడుతూ ముందస్తుల అరెస్ట్ సరికాదని అన్నారు. అరెస్టు అయిన వారిలో గోసుల శివ, జబ్బు శ్రీశైలం, జబ్బు తిరుపతయ్య, రమావత్ రాంకోటి, రాజు, బాలరాంనాయక్ ఉన్నారు.
- మిర్యాలగూడ(వేములపల్లి): మండలంలోని తాజా మాజీ సర్పంచులను వేములపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిధులు చెల్లించకపోవడంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. అరెస్టు అయినవారిలో మాజీ సర్పంచులు, చిర్ర మల్లయ్యయాదవ్, నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, కర్ర ఇంద్రారెడ్డి, మారుతి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో..

కేతేపల్లి పోలీస్‌స్టేషన్‌లో ముందస్తుగా అరెస్టు చేయబడ్డ తాజా మాజీ సర్పంచులు

వేములపల్లి: పోలీస్ స్టేషన్‌లో అరెస్టయిన నాయకులు

కనగల్‌లో పోలీస్ స్టేషన్‌లో అరెస్టయిన నాయకులు

మిర్యాలగూడ వాసికి డాక్టరేట్

లావణ్య

మిర్యాలగూడ, ఆగస్టు 2: ఉస్మానియా యూనివర్సిటీ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగంలో పట్టణానికి చెందిన పెంటమళ్ల లావణ్య డాక్టరేట్ సాధించారు. పట్టణానికి చెందిన పెంటమళ్ల జగ్గయ, బేబమ్మ కుమార్తె లావణ్య ప్రస్తుతం సాంఘిక సంక్షేమ గురుకుల సూర్యాపేట డిగ్రీ కళాశాలలో లైబ్రరియన్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. బీఆర్.అంబేద్కర్ లైబ్రరీ ఉస్మానియా యూనివర్సిటీ లైబ్రేరియన్ డాక్టర్ ఆర్‌కె.పవన్‌కుమార్ పర్యవేక్షణలో 'ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా లైబ్రరీ సర్వీసెస్ ఫర్ జర్నలిస్ట్ ఇన్ – హైదరాబాద్' అనే అంశంపై పరిశోధన పూర్తి చేసి లావణ్య సమర్పించిన పరిశోధన గ్రంథాన్ని పరిశీలించిన ఓయూ ఎగ్జామినేషన్ బ్రాంచ్ అధికారులు ఆమెకు పీహెచ్‌డీ పట్టాను ప్రదానం చేశారు. లావణ్యను హెడ్ డాక్టర్ జె.వివేక్‌వర్ధన్, అసోసియేట్ ప్రొఫెసర్లు ఎస్.యాదగిరి, ఏఎస్.చక్రవర్తి, లైబ్రరియన్లు చేగోని రవికుమార్, దుర్గాప్రసాద్ అభినందించారు.

పింగళి వెంకయ్య జయంతి

పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఉపాధ్యాయులు

మిర్యాలగూడ, ఆగస్టు 2: జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య 148వ జయంతిని శుక్రవారం మండలంలోని జప్తివీరప్పగూడెం జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం శిరీష పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. జాతీయజెండాను రూపొందించిన వ్యక్తి తెలుగు వారు కావడం మనకు ఎంతో గర్వకారణమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్య, దామోదర్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, మాధవి, శ్రీనివాస్‌రెడ్డి, జల్‌రాం, రవి, విద్యార్థులు పాల్గొన్నారు.

లోలెవల్ కెనాల్‌కు సాగర్ నీటిని విడుదల చేయాలి

మాడ్గులపల్లి, ఆగస్టు 2: సాగర్ నుంచి లోలెవల్ కెనాల్‌కు నీటిని విడుదల చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు దేవిరెడ్డి అశోక్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలో కంపచెట్లతో నిండి ఉన్న లోలెవల్ కెనాల్‌ను ఆయన పరిశీలించి నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా లోలెవెల్ కెనాల్‌లో పిచ్చి మొక్కలను, కంపచెట్లను తొలగిస్తే సాగర్ నుంచి లోలెవల్ కెనాల్‌కు నీరు చేరి త్వరగా చివరి ఆయకట్టుకు నీరు అందుతుందని అన్నారు. కార్యక్రమంలో దేవిరెడ్డి మల్లారెడ్డి, శ్రీను, శ్రీకర్, సీతారాంరెడ్డి, చంద్రయ్య, భూపతిరెడ్డి, వెంకట్‌రెడ్డి, సైదిరెడ్డి, సైదులు, నాగయ్య, పరశురాములు పాల్గొన్నారు.

మూసీకి తగ్గిన ఇన్‌ఫ్లో

కేతేపల్లి, ఆగస్టు 2 : మూసీ ప్రాజెక్టుకు కొద్ది రోజులుగా 400 క్యూసెక్కులకు పైగా వస్తున్న ఇన్‌ఫ్లో శుక్రవారం 140.04 క్యూసెక్కులకు తగ్గిపోయింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 645(4.46 టీఎంసీలు)అడుగులు కాగా ప్రస్తుతం 642.20 (3.74 టీఎంసీలు)అడుగులుగా ఉన్నట్లు ప్రాజెక్టు ఏఈ ఉదయ్‌కుమార్ తెలిపారు. ప్రాజెక్టు కుడి కాల్వకు 257.89 క్యూసెక్కులు వెఉతుండగా ఎడమ కాల్వకు కూడా 257.89 క్యూసెక్కులు వెళ్తున్నది. 47.45 క్యూసెక్కులు నీరు ఆవిరవుతుండగా 11.15 క్యూసెక్కులు ఆవి రి రూపంలో వెళ్తున్నది.మొత్తం 515.78 క్యూసెక్కుల ఔట్‌ఫ్లో దిగువకు వెళుతుంది.

చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వినతి

గట్టుప్పల్, ఆగస్టు 2 : చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మండలకేంద్రంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం తాసీల్దార్ రాములుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చేనేతలు మాట్లాడుతూ గత ప్రభుత్వ పథకాలు చేనేత త్రిఫ్ట్ బీమా చేనేత మిత్ర నూలు సబ్సిడీ పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చేనేత నాయకుడు ఇడెం కైలాసం, కార్మిక సంఘం అధ్యక్షుడు అందే రాము, కర్నాటి వెంకటేశం, గడ్డం కృష్ణయ్య, నామని స్వామి, రాపోలు సత్తయ్య, చెరుపల్లి రమేశ్, నేత గంజి పెద్దులు, జెల్లా ఆంజయ్య, పున్న రమేశ్ పాల్గొన్నారు.

కనగల్ మండల ప్రత్యేకాధికారిగా డాక్టర్ సదానందం

నల్లగొండ సిటీ, ఆగస్ట్ 2 : కనగల్ మండల ప్రత్యేకాధికారిగా డాక్టర్ సదానందం శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు జిల్లా పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న సదానందంను మండల ప్రత్యేకాధికారిగా నియమించారు. దీంతో మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు.

'కార్మికులకు ఇచ్చిన హమీలను అమలు జేయాలి'

నల్లగొండ సిటీ ఆగస్టు 2 : కల్లుగీత కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హమీల అమలుకు ఉద్యమించాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగాని సీతారాములు అన్నారు. నల్లగొండ మండలం చందనపల్లి గ్రామంలో శుక్రవారం కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొండా వెంకన్న ఆధ్వర్యంలో 'అమరుల యాదిలో గితన్నల చైతన్యయాత్ర 'కార్య క్రమాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా కార్యదర్శి సీతారాములు మాట్లాడుతూ కార్మికుల హక్కుల కొరకు పోరాడి అమరులైన నాయకులు సేవలు మరవలేవని అన్నారు. కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షుడు అచ్చాలు, గోపాల్, యాదయ్య, వెంకయ్య, రమేశ్, మల్లయ్య పాల్గొన్నారు.

మాస కల్యాణం

నకిరేకల్, ఆగస్టు 2 : మాస శివరాత్రి సందర్భంగా నకిరేకల్ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ఆలయ ప్రధానార్చకుడు శ్రీ జిగురు లక్ష్మీ నరసింహమూర్తి ఆధ్వర్యంలో మాస కల్యాణంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఉప్పల రమేశ్, ధర్మకర్తలు కొండ వెంకన్న, చెన్న చంద్రశేఖర్, కందాల ప్రవీణ రత్నాకర్‌రెడ్డి, మాజీ చైర్మన్ కొండ జానయ్య పాల్గొన్నారు.

ఆరుబయట అధికారుల అవస్థలు

- నకిరేకల్‌లో మూడు మండలాలకు ఒకే చోట వీడియో కాన్ఫరెన్స్
- కాన్ఫరెన్స్ హాల్‌లో వసతి లేక తీవ్ర ఇబ్బంది

నకిరేకల్ : ఆరుబయటే కూర్చున్న పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ, ఫారెస్ట్ సిబ్బంది

నకిరేకల్ : గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రత, పచ్చదనాన్ని మెరుగుపర్చడానికి ఈ నెల 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగానే శుక్రవారం కలెక్టరేట్ నుంచి కలెక్టర్ నారాయణరెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌ను నకిరేకల్ తాసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కాన్ఫరెన్స్ ప్రతి సారి నకిరేకల్ మండలంలో ఎంఎస్ఓలు, ఎంపీడీఓ, ఎంపీఓ, ఏపీఓ, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో పాటు కేతేపల్లి, శాలిగౌరారం మండల అధికారులు, సిబ్బంది హాజరయ్యారు. శాలిగౌరారంలో వీడియో కాన్ఫరెన్స్‌లో టెక్నికల్ సమస్యతో వారు నకిరేకల్‌లో పాల్గొన్నారు. దాదాపు 60 మందికి పైగా అధికారులు హాజరు కాగా, 20 మంది మాత్రమే కాన్ఫరెన్స్ గదిలో ఎంఎస్ఓలు, ఎంపీడీఓ, ఎంపీఓలు, ఏపీఓలు మాత్రమే కలెక్టర్ సూచనలు వినాల్సిన పరిస్థితి నెలకొంది. మిగిలిన ఆరుబయట మూడు మండలాలకు సంబంధించిన అధికారులు వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. కాన్ఫరెన్స్ నిర్వహించిన ప్రతీసారి ఇలానే జరుగుతుందని అధికారులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. పక్కనే ఆర్ఓ కార్యాలయంలో దాదాపు 100 మంది కూర్చునే వీలున్నా హాల్‌ను వినియోగించు కోకపోవడమేంటని పలువురు అధికారులు అభిప్రాయపడుతున్నారు.

జ్యువెల్లరీ దుకాణంలో చోరీకి యత్నం

- నిందితురాలిని వెంబడించి పట్టుకున్న స్థానికులు

మిర్యాలగూడ, ఆగస్టు 2: పట్టణంలోని పెద్దబజారులోని ఓ జ్యువెల్లరీ దుకాణంలో శుక్రవారం నగల కొనుగోలుకు వచ్చిన ఓ మహిళ వాటిని చోరీకి యత్నించి పట్టుబడింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బుర్ఖా ధరించిన ఓ మహిళ ఆటోలో పెద్దబజారులోని భవాని జ్యువెల్లరీ దుకాణంలోకి వెళ్లి బంగారు నగలను పరిశీలిస్తూ బేరం చేస్తున్నది. అప్పటికే దుకాణంలో వినియోగదారుల రద్దీ అధికంగా ఉండడంలో సేల్స్‌మన్లు బిజీగా ఉండడాన్ని గమనించిన మహిళ రెండు నగలను చోరీ చేసి ఆటోలో పారిపోయేందుకు ప్రయత్నించింది. మహిళ చోరీకి పాల్పడుతుండగా రికార్డు అయిన సీసీ టీవీ దృశ్యాలను షాపు యజమాని గుర్తించి లబోదిబోమన్నాడు. దాంతో స్థానికులు ఆటోను వెంబడించి పట్టుకున్నారు. ఆటో డ్రైవర్ పారిపోగా మహిళ స్థానికులకు పట్టుబడింది. అనంతరం ఆమెను తనిఖీ చేయగా బంగారు ఆభరణం లభించింది. వన్‌టౌన్ పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. విచారణ అనంతరం వివరాలు వెల్లడిస్తామని వన్‌టౌన్ పోలీసులు తెలిపారు.

గుత్తా మెమోరియల్ ట్రస్ట్ ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

చిట్యాల, ఆగస్టు 2 : మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన సుంకరబోయిన కమలమ్మ, జిట్టగోని మల్లమ్మ, లింగాల లింగమ్మ ఇటీవల మరణించారు. వారికి గుత్తా మెమోరియట్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి ఒక్కో కుటుంబానికి రూ.10 వేలు పంపించారు. ఆ సహాయాన్ని ట్రస్ట్ తరుపున కోనేటి యాదగిరి, చెరుకు సైదులు, పల్లపు బుద్దుడు, ఉయ్యాల నరేశ్, జనపాల శ్రీను, బొడ్డు శ్రీను, మర్రి రమేశ్, గోపాల్, శంకర్ బాధిత కుటుంబాలకు అందజేశారు.

పెండింగ్ ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలి : సీపీఐ

చందంపేట(దేవరకొండ), ఆగస్టు 2: ఎస్ఎల్‌బీసీ, డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పనులను త్వరగా పూర్తి చేయడంతో పాటు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులన్నింటిని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం దేవరకొండలోని పల్లా పర్వత్‌రెడ్డి భవన్‌లో నిర్వహించిన దేవరకొండ మండల నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పూర్తి చేసి రైతాంగానికి సాగు, తాగునీటిని అందించాలని అన్నారు. నల్లగొండ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తే ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని అన్నారు. సమావేశంలో రమావత్ అంజయ్యనాయక్, పల్లె నర్సింహ, పల్లా దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు సుప్రీం కోర్టు తీర్పు హర్షనీయం

- పలు మండలాల్లో అంబేద్కర్, మంద కృష్ణ ఫ్లెక్సీలకు క్షీరాభిషేకం

శాలిగౌరారం, ఆగస్టు 2 : ఎస్సీ వర్గీకరణ కేసు పై దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు హర్షనీయమని, వర్గీకరణతో ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మార్పీస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోడ సునీల్ మాదిగ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం అంబేద్కర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ తుది తీర్పును రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ రిజర్వేషన్లు అమలు చేయాలని కోరా రు. బట్ట శ్రీనివాస్, బోడ నర్సయ్య, బాకి వెంకటయ్య, అరుణ్, అనిల్ ఉన్నారు.

- నల్లగొండ సిటీ : కనగల్ మండలకేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు పోలే వెంకట్రాద్రి, కందుల మోహన్, దేవేందర్, మల్లెపల్లి నర్సింహ, శ్రీనివాస, సత్యనారాయణ, లింగయ్య,అనిల్ ఉన్నారు.
- కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని పాలశీతలీకరణ కేంద్రం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ఎమ్మార్పీఎస్ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి క్షీరాభిషేకం చేశారు. అనంతరం పటాకులు పేల్చి సంబురాలు చేశారు.
- తిరుమలగిరి(సాగర్) : మండల కేంద్రంలో డాక్టర్ బీఆర్.అంబేద్కర్, మందకృష్ణమాదిగ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలోఎమ్మార్పీఎ